

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : సామ్రాట్ దమ్మాశోకుని 2329వ జయంతి మాసోత్సవాల సందర్భంగా ఈనె 20వ తేదీన శింగరాయకొండ లోని "ధమ్మచక్ర బుద్ధవిహార" కార్యాలయం వద్ద జరగనున్న "బుద్ధ జయంతి సభలో పాల్గొన వలసిందిగా ఆహ్వానిస్తూ సామ్రాట్ దమ్మాశోకుని 2329వ జయంతి సభ పోస్టర్ ను కందుకూరు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం ఆవిష్కరించారు. ఈ సభలో బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు, మానవతా వాదులు, ఆత్మీయ మిత్రులందరూ పాల్గొని జయప్రదం చేయాలిని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దమ్మచక్ర బుద్ధవిహార అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, గాండ్ల హరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, డి.మాల్లికార్జున, కోటేశ్వరరావు, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె మోహనరావు, జిల్లా నాయకులు అబ్దుల్లా ,గేరాచిరంజీవి, షేక్. మహాబూబ్ బాషా, ముతకాని లక్ష్మీనారాయణ బిటిఏ నాయకులు వెంకటేశ్వర్లు,కేశవ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

వక్ఫ్ బిల్లు సవరణ చట్టానికి

కూటమి ప్రభుత్వ ఆమోదం సిగ్గుచేటు

ప్రజాశక్తి-కందుకూరు

వక్ఫ సవరణ బిల్లుకు కూటమి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దుర్మార్గపు చర్య అని వైసిపి కందుకూరు పట్టణ మైనార్టీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం ముస్లిముల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదానికి సహకరించడం ద్వారా ఈ కూటమి ప్రభుత్వం ముస్లిం సమాజానికి ద్రోహం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల్లో ముస్లిములను ఓటు బ్యాంకుగా వాడుకొని ఇప్పుడు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. సవరణ చట్టానికి టిడిపి జనసేన పార్టీలు మద్దతు ప్రకటించి మైనార్టీలపై వారికి ఉన్న వ్యతిరేకతను మరోసారి నిరూపించుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.. మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఈ రెండు పార్టీలు వాడుకున్నాయన్నారు. ఈ నల్ల బిల్లును వ్యతిరేకించాలని ఎందరో ముస్లిం మత పెద్దలు చంద్రబాబుని కలిసినప్పుడు వారికి అండగా ఉంటానని అన్యాయం జరగకుండా చూస్తానని నమ్మించడం జరిగిందన్నారు. చివరికి పవిత్ర రంజాన్ సందర్భంగా నిర్వహించిన ఇస్తారు విందులోనూ మైనార్టీలకు అన్యాయం జరగనివ్వనని ఆస్తులను పరిరక్షిస్తానని మోసపూరిత హామీ ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు సిఎం అయ్యాక మైనార్టీలకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న మైనార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తమ పదవులకు పార్టీకి రాజీనామా చేసి బయటికి రావాలన్నారు. మద్దతు ఇచ్చి ముస్లింల గొంతు కోసిన టిడిపిలో కొనసాగితే రాబోయే రోజుల్లో మిమ్మల్ని ముస్లిం సమాజం బుద్ధి చెబుతుంది అని ఈ సందర్భంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్ కే రఫీ, మస్తాన్ వలి, రహీం, బాబు, సుల్తాన్, ఖాజా హుస్సేన్,, బికారి, జిలాని, అబ్దుల్ కలాం, ఖాదర్ బాషా తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ముస్లిం నాయకులు

నిరసన తెలుపుతున్న ఎఐవైఎఫ్ నాయకులు

వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ

ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో నగరంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం గాంధీబొమ్మ సెంటర్‌లో సిపిఐ నాయకులు వి.రామరాజు, షేక్ షాన్‌వాజ్, రమణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్నా ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఒక పథకం ప్రకారం మైనార్టీలపై దాడులకు పాల్పడుతుందని, ఆ క్రమంలో వక్ఫ్‌బోర్డు సవరణ చేయడం దుర్మార్గమన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి , విభజించి పాలించు అన్న విధంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రజలందరూ కలిసి ఐక్యపోరాటాలు చేయడం ద్వారా నిలువరించాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కార్యదర్శి షేక్ గౌస్ బాషా వాహనాల మధు సర్దార్ బాదుల్లా రియాజ్ షబ్బీర్ శాన్వాజ్ నాగూర్ మన్సూర్ వెంకటేశ్వర్లు సాబ్జాన్ తదితరులు ఉన్నారు.

నేలపై నేమ్ బోర్డు..

దారులు తెలియక వాహనచోదకుల అవస్థలు

ప్రజాశక్తి-కందుకూరు

రోడ్లు భవనాల శాఖ ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులకు మార్గ నిర్దేశం చేసే బోర్డు ఏళ్ల తరబడి నిరోపయోగంగా పడి ఉంది. కందుకూరు పట్టణ నడిబొడ్డున పోస్టాఫీస్ సెంటర్‌లో వాహన దారులకు గ్రామాల రాకపోకలను తెలియజేసే బోర్డును రోడ్లు భవనాల శాఖ ఏర్పాటు చేసింది. ఆ బోర్డును చూసి ప్రయాణికులు గుడ్లూరు, తెట్టు ,పామూరు వంటి ప్రాంతాలకు సులభంగా వెళ్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ బోర్డు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఫుట్‌పాత్ పై పడి ఉంది. పోస్ట్ ఆఫీస్ సెంటర్ కు వాహనదారులు రాగానే ఎటు వెళ్ళాలో అర్థం కాక అయోమయంతో వాహనాలు అపి పామూరు, గుడ్లూరు ,తెట్టు ఎటు వెళ్లాలని అడగడం సర్వసాధారణంగా మారింది. రహదారి విషయం తెలుసుకోవడానికి వాహనాలు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఆగడం వల్ల రాకపోకలకు కొంత అంతరాయం కలుగుతుంది. గ్రామాలు తెలియజేసే ఈ బోర్డును యథాస్థితిలో ఉంచటం అనేది చాలా చిన్న పని. ఆ చిన్న పనిని కూడా రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బోర్డు చూసిన వారందరూ అధికారులు ఎందుకిలా చేస్తున్నారని చర్చించుకోవడం కనిపిస్తోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులను తెలిపే నేమ్ బోర్డును సక్రమంగా ఏర్పాటు చేసి ప్రయాణికులు, వాహనచోదకులు అవస్థలు పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు పనిచేస్తారని ఆశిద్దాం..

నేలపై పడి ఉన్న నేమ్ బోర్డు

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న రామకృష్ణారావు

స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్లు శనివారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కేరింతల మధ్య నూతన ఉత్సవాహంతో సంబరాలు మిన్నంటాయి. శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ సెర్మని , అన్యువల్ డే సెలబ్రేషన్స్ కి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్ 2024- 25 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించి మొదటి వార్షికోత్సవము ఘనంగా నిర్వహిం చుకుం టున్నామని విద్యార్థిని, విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మొదటి సంవత్సరం పూర్తి చేసుకు న్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కందు కూరు పట్టణంలో మొట్టమొదటిసారిగా ఒలంపియాడ్ తో ఏసీ క్యాంపస్ నడపబడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ అందిస్తూ ఉన్న స్కూలుగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీలో వారు ఎకడమిక్ ప్రోగ్రాంలో సాధించినటువంటి ప్రతిభకు ప్రశంసా పత్రము, మెమెంటో అందజేశారువిద్యార్థులు సాంస్కతి కార్యక్రమంలో పాల్గొని నత్యాలు సంగీత ప్రదర్శనలు నాటకాలు ప్రదర్శించారు విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ , గాయత్రి ఒలంపియాడ్ స్కూల్ అడ్మిస్ట్రేస్ నీలు కుమారి, శ్రీ గాయత్రి జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఎస్వి. ఉషా చంద్రకా మేడం గారు, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.గీతా శ్రీనివాసరావు, క్యాంపస్ డీన్ పీ. వెంకటేశ్వర్లు,2 క్యాంపస్ డీన్ ఐ.వెంకటేశ్వర్లు,3 క్యాంపస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రేవంత్,4 క్యాంపస్ డీన్ బాలు ఉన్నారు.

చికెన్ ధరలు పెరిగాయ్..

ప్రజాశక్తి-కందుకూరు :

చికెన్ ధరలు పెరగడం ప్రారంభమైంది. గడిచిన రెండు నెలలుగా చికెన్ ధరలు భారీగా తగ్గాయి. కేజీ చికెన్ ధర రూ. 120 నుంచి రూ. 150 వరకు విక్రయించారు. కోళ్లకు వైరస్ వ్యాధి సోకడంతో చికెన్ తినడం ప్రజలు తగ్గించారు. దీంతో ధరలు భారీగా తగ్గాయి. ధరలు తగ్గినప్పటికీ కొనుగోలు దారులు ఆసక్తి పెదగా చూపలేదు. క్రమక్రమంగా చికెన్ ధరలు పెరగడం ప్రారంభమైంది. ఈ ఆదివారం నాటికి చికెన్ కేజీ రూ. 230 పెరిగింది. ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.. ధరలు తక్కువగా ఉన్నప్పుడు కొనుగోలుకు పెద్ద ఆసక్తి చూపని చికెన్ ప్రియులు ధర పెరిగిన కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నట్లు కనిపిస్తుంది.చికెన్ దుకాణాలు కళకళలాడుతున్నాయి.

దొరువును పరిశుభ్రం చేయరూ..

దుర్గంధం వెదజల్లుతున్న నీరు -వ్యాధులు వస్తాయని ప్రజలు ఆందోళన

గుడ్లూరులోని ఏనుగుల దొరువు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

దొరువు నీరు దుర్గంధం వెదజల్లుతోంది. మండల కేంద్రంలోని గుడ్లూరు లోని ఏనుగులు దొరువులో మంచినీటి బావి నుంచి గ్రామానికి నీరు సరఫరా అవు తుంటుంది. ఆ నీరు కలుషితమైంది. మురుగు వాసనతో దుర్గంధంతో నీరు రావడం వల్ల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు నిర్లక్ష్యం వహించారు. చెరువు చుట్టూ నివసిస్తున్న ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరును పైపుల ద్వారా చెరువుకి వదలడం వల్ల అదే నీరు బావి లోపలికి ఊట రూపంలో చేరటం వల్ల నీటి నుంచి దుర్గంధం వెదజల్లు తోంది. ఆ నీరు వినియోగించడం వల్ల చర్మ వ్యాధులు వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందు తున్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి చెరువు చుట్టూ ఉన్న డ్రెయినేజీ పైపులను తొలగించి చెరువుని పరిశుభ్రం చేయించాలని కోరుతున్నారు. పరిస్థితిని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి సాగర్ పరిశీలించారు. ఈ సమస్యను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దష్టికి తీసుకువెళ్లి తక్షణ పరిష్కారం చూపుతామని అక్కడ ఉన్న ప్రజలకు హామీ ఇచ్చారు. ట్యాంకును క్లీన్ చేసి ఎన్ని రోజులు అయ్యిందని గుడ్లూరు సర్పంచ్ శంకర్‌ను ప్రశ్నించారు. సుమారుగా ఏడేళ్ల నుంచి నుంచి క్లీన్ చేయలేదని తెలిపారు. దీంతో సాగర్ స్పందిస్తూ తక్షణమే పైపులను శుభ్రం చేసే పనిని చేపట్టాలని సర్పంచ్ శంకరకు సూచించారు. ఎంపిడిఒ కూడా ఈ సమస్యపై స్పందించాలని జనం కోరుతున్నారు.

దొరువులోని మంచినీటి బావిలో పాచిపట్టిన దృశ్యం

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

రాపూరు మండలం, పెంచలకోనలో..

ప్రజాశక్తి -రాపూరు

రాపూరు మండలంలోని పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు సీతారామ, కళ్యాణ హనుమంతు స్వామి వారికి అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. ఉభయకర్తలగా పాల్గొన్నవారు దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలం వరిగొండ గ్రామంలో వెల సిన శ్రీ రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి పర్వ దిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ధర్మకర్త గండవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో నవ మి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడు కలను పురస్కరించుకొని ఉభయకర్తలు వావిలేటిపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోపూరు రాధాకష్ణా రెడ్డి కుటుంబీకులు ఆధ్వర్యంలో ఆయన కుమారుడు కోడలు సీతారామ కళ్యాణాన్ని వైభవంగా జరిపారు. శ్రీ రామ నవమి పర్వదినం వేడుకల గురించి అర్చక బం దం వీనుల విందుగా వివరించడం జరిగింది. ఈ కళ్యా ణ మహెూత్సవానికి వరిగొండ చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ గ్రామానికి చెందిన స్థానిక నేతలు చిం తంరెడ్డి దశరథరామిరెడ్డి, కొండ చంద్రశేఖర్ రెడ్డి, మున గాల రాజగోపాల్, నెల్లిపూడి సునీల్ రెడ్డి, నెల్లిపూడి సు రేందర్ రెడ్డి, తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు. శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని రామా ల యాన్ని కనులు మిరిమిట్లు గొలిపే విద్యుత్ లైట్లతో దేదీ ప్యమానంగా అలంకరించారు.

తోటపల్లి గూడూరులో..

ఎంఎల్‌ఎకు రైతుల ధన్యవాదాలు

ప్రజాశక్తి విడవలూరు : ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో లారీలను పంపి ధాన్యం పంపిన 24 గంటల్లోనే నగదు ఖాతాలో జమ చేయడానికి విశేషంగా కృషి చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు అనంతరం కాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతులు కూటమి నాయకులు, తదితరులున్నారు.

ఉచిత విద్యుత్ అమలుపై హర్షం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సూపర్ సిక్స్ హామీల భాగంగా చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చినందుకు, సిఎంకు పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని చేనేత కుటుంబాల వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీని నెరవేర్చినందుకుగానూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు, ముప్పూరి ధనమ్మ, నీటి సంఘం ఉపాధ్యక్షులు పట్టం శ్రీనివాసులు, కలికిరి వెంకటరమణయ్య, గ్రామంలోని 200 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

నేడు కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండల పరిషత్ ఆఫీసులో సోమవారం ఉచిత కుట్టు మిషన్ (టైలరింగ్) శిక్షణ కేంద్రాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థ, ఇడబ్ల్యుఎస్ వారి సహకారంతో ఆత్మకూరు మండల పరిషత్తు కార్యాలయం వద్ద (పాత ఆర్‌డిఒ ఆఫీస్‌లో) సాయంత్రం 5.30 గంటలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని (టైలరింగ్) మంత్రి ప్రారంభిస్తారన్నారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు.

ఇష్టంతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి-కావలి : చదువును ఇష్టంగా మలచుకుంటే అదృష్టం వరిస్తుందని జీవితం సుఖమయం అవుతుందని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణం బాపూజీనగర్‌లోని విశ్వశాంతి హైస్కూల్‌లో శనివారం రాత్రి జరిగిన పాఠశాల 34వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే వయసు ఇదని, ఎక్కడ కష్టపడతామో అక్కడ విజయం లభిస్తుందని తెలిపారు. సాధారణ పేద రైతు కుటుంబం నుండి ఎంఎల్‌ఏగా కష్టపడి తాను ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. జీవితంలో కష్టపడనిదే ఏమీ సాధించలేమని, ఆటుపోట్లను, అవమానాలను తట్టుకొని నిలబడ్డప్పుడే విజయం వరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డి.వి.రమణయ్య, పాఠశాల సిబ్బంది, స్థానిక వార్డు నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులున్నారు.

టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడిపి సభ్యత్వం కార్డులను మండలంలోని విరువూరు గ్రామంలో ఆదివారం గ్రామ టిడిపి నాయకులు మాలెం హజరత్ రెడ్డి, మావిళ్ళపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరిగి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి కార్డులను అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం కార్డు ద్వారా పార్టీ ప్రతి కార్యకర్తకు లబ్ధి చేకూరే విధంగా ఇన్సూరెన్స్ చేశామని, ఇది వారి కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని ఈ కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాలెం అంజిరెడ్డి, మాలెం రఘురాముల్ రెడ్డి, మాలెం తిరుపతిరెడ్డి, మట్ల వినోద్ యాదవ్, గుబిలి ఏసురత్నం, గుజ్జుల హజరత్, షేక్.ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఆదివారం సీతారామపురం మండల పార్టీ కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో మండలంలోని ప్రతిఒక్క బూత్‌కు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ సభ్యత్వ కార్డులను ప్రతి బూత్ ఇన్‌ఛార్జ్ వారి టెలిగ్రామ్ చాట్‌లో ప్రతి వ్యక్తికి సభ్యత్వం కార్డులు ఇస్తూ వారి ఫోటోలను అప్‌లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. కావున ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెల్లం జోస్ఫి, టిడిపి నాయకులు ఎడమ ప్రవీణ్, నేలటూరి అబ్రహం, ఎస్.రాజా, పిడుగు రమేష్, దేవర వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్, శేఖర్, అధానేని రఘురామయ్య, రాజేష్, ఎంఎల్‌ఎ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'కొండేపాటి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి ఏరియా వైద్యశాలలో నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆయన అనుచరులు, అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా చేపట్టారు. జిల్లాలో ఆయన రకాల సేవా కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్న, పేదలకు తనవంతు సహాయం అందిస్తూ ముందుకు పోతున్న కొండేపాటి గంగా ప్రసాద్ సేవలను కొనియాడుతూ ఆయన కంపెనీలో పనిచేస్తున్న సిబ్బంది సిహెచ్ వి సుబ్బారావు, ఆనంద్, శేఖర్ ల ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలింతలు, రోగులకు ఆపిల్, కమలాలు, అరటిపళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి అలాగే ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చవల రామకృష్ణ ఇరువురు చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అని, వారి గురించి పలు విషయాలను తెలుసుకున్నానని, వారి సేవలను కొనియాడారు. పారిశ్రామికంగా ప్రగతి సాధిస్తూ పేదల పట్ల సేవాభావం కలిగిన వారని తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు చవల రామకృష్ణ మాట్లాడుతూ కావలి ఏరియా వైద్యశాల అంటేనే పేదలు ఎక్కువగా వచ్చి వైద్యం పొందుతున్న పరిస్థితి అన్నారు. ఇలాంటి ప్రభుత్వ వైద్యశాలలో పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా వారి అభిమానులు, సిబ్బంది విచ్చేసి 70మంది పేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీచేయడం అభినందనీయమన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో అనేక అవసరాలు ఉన్నాయని, సేవా భావం కలిగిన ప్రతిఒక్కరూ విచ్చేసి వారి సేవలు హాస్పిటల్‌లో వినియోగించాలని, పేద ప్రజలకు తోడ్పాటును అందించి వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోగులకు డాక్టర్ పద్మావతి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు చవల రామకృష్ణ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కొండేపాటి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం పెద్దూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ధ్వజారోహణ కార్యక్రమం వేద పండితులు అత్యంత వైభవంగా జరిపించారు. ఎన్నోఏళ్ల చరిత్ర ఉన్న కోదండరామస్వామి ఆలయానికి ధ్వజారోహణాన్ని తిలకించేందుకు భక్తులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-అల్లూరు : మండలం లోని ఇందుపూరు గ్రామంలో నిర్మల దసలో పున్నా ఆరోగ్య కేంద్రంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై కిషోర్ బాబు సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.3500 నగదు 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత

ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవి ఒక ఆహ్లాదకరమైనదే అయినప్పటికీ ఇది మనం జాగ్రత్తగా లేకపోతే, తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. వేడి అనారోగ్యాలు, ముఖ్యంగా వేడి బద్ధకం, వడదెబ్బ వంటి తీవ్రమైన పరిస్థితులు ఎదురు కావడమే కాకుండా కొన్ని సమయాల్లో ప్రాణాంతకంగా మారేందుకు అవకాశం ఉంది. ముఖ్యంగా వడదెబ్బకు గురైన సమయంలో ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకొని ఏ విధంగా స్పందించాలి. అనర్థాలను అధిగమించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాటల్లో..

ప్రశ్న. వడదెబ్బ అంటే ఏమిటి..? ఆ సమయంలో ఏమి జరుగుతుంది..? వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంది?

జవాబు. వడదెబ్బ లేదా ఎండదెబ్బ అంటే ఎక్కువ ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కారణంగా శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుంది. చాలా వేడియైన వాతావరణం లేదా చురుకైన పనుల వల్ల కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు ఇది సంభవిస్తుంది. అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువగా గురికావడం వల్ల వేడి అలసటకు దారితీస్తుంది. ఇది వేడి తిమ్మిరి వడదెబ్బకు దారితీస్తుంది. హైపర్ థెర్మియా (సాధారణ శరీర ఉష్ణోగ్రత కంటే ఎక్కువ) కలిగించే వేడికి ఎక్కువ కాలం గురికావడం వల్ల శరీర వేడిని నియంత్రించే సామర్థ్యం తీవ్రంగా తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత 40.6 సెంటిగ్రేడ్ లేదా అంతకంటే ఎక్కువకు చేరుకునే వేడిమి యొక్క అత్యంత తీవ్రమైన రూపం వడదెబ్బ. హైపర్ థెర్మియాతో పాటు మారిన మానసిక ప్రవర్తన, చెమట, వికారం వాంతులు, ఎర్రబడిన చర్మం, వేగవంతమైన శ్వాస, అధిక హృదయ స్పందన రేటు లేదా తలనొప్పి వంటివి వడదెబ్బ ప్రధాన లక్షణాలు. హీట్ స్ట్రోక్ అనేది ఒక మెడికల్ ఎమర్జెన్సీ. కీలకమైన అవయవ వైఫల్యం, జీవరసాయన విధులు సక్రమంగా లేకపోవడం తీవ్రమైన నిర్జలీకరణానికి (డీ హైడ్రేషన్) దారితీయవచ్చు. తీవ్రమైన వడదెబ్బ సోకిన సందర్భాల్లో, రోగి మూర్ఛ అపస్మారక స్థితి మరణానికి గురికావచ్చు. పిల్లలు (శిశువులు, పసిబిడ్డలు) వృద్ధులు, అధిక శారీరిక శ్రమచేసేవారిలో లేదా ఎక్కువ గంటలు ఎండకు బహిర్గతం అయ్యే వ్యక్తులు, కొన్ని రకముల గుండె లేదా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధ పడుతున్న రోగులు, బిపి ఔషధాలు, యాంటీ డిప్రెసెంట్స్, ఓవర్ ది కౌంటర్ దగ్గు జలుబు నివారణకు మందులు వాడుతున్నవారు ఈ వడదెబ్బకు గురైయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ప్రశ్న. ఇది వడదెబ్బ, కాదా అని ఎలా తెలుసుకోవచ్చు..? లక్షణాలు ఏ విధంగా ఉంటాయి..? తక్షణమే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. కండరాల తిమ్మిరి.భారీ చెమట పట్టడం, విపరీతమైన బలహీనత, విసుగు, తలనొప్పి, వాంతులు, అధిక హృదయ స్పందన, మూత్రం ముదురు రంగులో రావడం, చర్మం పాలిపోవడం వంటివి చోటు చేసుకుంటే వడదెబ్బగా భావించవచ్చు. వడదెబ్బకు గురైన వారి బాడీ డీహైడ్రేట్ అవుతుంది. శరీరంలో నీటి శాతం ఒక్కసారిగా తగ్గిపోతుంది. బాడీలో టెంపరేచర్ పెరుగుతుంది. అది శరీరంలోని వివిధ అవయవాల మీద ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. బాడీలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లిపోవడంతో మనిషికి నీరసం వచ్చేస్తుంది. వెంటనే జ్వరం రావడం, వాంతులు అవడం, విరేచనాలు కూడా అయ్యే ప్రమాదాలు ఉన్నాయి. ఆ వ్యక్తి పల్స్ పడిపోయి తల తిరగడం ఒక్కోసారి వడదెబ్బ తాకిన వ్యక్తి మూర్ఛపోయే ప్రమాదం కూడా ఉంటుంది. వడదెబ్బకు గురైనట్లు అనుమానం వస్తే వెంటనే అటువంటి వ్యక్తిని నీడగా ఉన్న ప్రాంతానికి, చల్లగా ఉండే ప్రదేశానికి తరలించాలి. వేసుకున్న దుస్తులు లూజు చేసేందుకు అవకాశాలు ఉంటే ఆ ప్రయత్నం చేయాలి. వడదెబ్బకు గురైనట్లు అనుమానం వచ్చిన వ్యక్తి చుట్టు గుంపులు గుంపులుగా మనుషులు చేరకుండా జాగ్రత్త తీసుకోవాలి. చల్లని నీటితో లేదా ఐస్‌ప్యాక్, తడిదుస్తులతో నుదురు, మెడ, శరీరాన్ని తుడవటం శ్రేయస్కరం. ముఖ్యంగా నీరు లేదా ఎలక్ట్రోలైట్లతో కూడిన ద్రవాలు త్రాగాలి.లక్షణాలు ఒక గంటలో మెరుగుపడకపోతే లేదా అవి మరింత తీవ్రంగా ఉంటే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

ప్రశ్న. వడదెబ్బను అధిగమించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. వదులుగా ఉండే, తేలికపాటి, లేత రంగు దుస్తులను ధరించాలి.చల్లని నీరు క్రమం తప్పకుండా తాగాలి. డీహైడ్రేషన్‌కు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆల్కహాల్ త్వరగా డీహైడ్రేట్ చేస్తుంది. దానిని నివారించాల్సిన అవసరం ఉంది. వేసవి కాలంలో లభ్యమైయ్యే దోసకాయ, పుచ్చకాయలు, దానిమ్మ, అరటిపండు వంటి పండ్లను తినడం ఆరోగ్యకరం. వీలైనంత వరకు వేడి వాతావరణంలో, తీవ్రమైన కార్యకలాపాల్లో పాల్గొనరాదు. ఏరోబిక్ వ్యాయామాలకు బదులుగా తేలికపాటి వ్యాయామాలు చేయడం మంచిది, ఈత కొట్టడం ఎంతో మంచిది. ఎద్దైనా పరిస్థితిల్లో బయటకు వెళ్తే వీలైనంత వరకు నీడలో విశ్రాంతి తీసుకోవాలి. క్రమంతప్పకుండా నీటిని సేవించాలి. ఫ్యాన్లు సహాయపడగలవు. వేడి వాతావరణంలో, ఉష్ణోగ్రత, తేమను తగ్గించటానికి ఎయిర్ కండిషనింగ్ ఉత్తమ మార్గం. పూర్తి కవరింగ్ ఇంకా వదులుగా ఉండే దుస్తులు, టోపీ, సన్ గ్లాసెస్ వినియోగించడం ఆరోగ్యకరం.

కరెంటు బిల్లుతో రైతు బెంభేలు

ప్రజాశక్తి-బిట్రగుంట

కరెంటు బిల్లు చూపుతున్న రైతు

బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీలో నివాసం ఉంటున్న కొండూరు శ్రీహరి రైతు ఇంటిలో రెండు నెలలుగా ఎవరు లేకపోయినా కరెంట్ బిల్లు ఎక్కువగా వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండూరు శ్రీహరి మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఇల్లు ఖాళీగా ఉన్నప్పటికీ ఫిబ్రవరిలో రూ.410, మార్చిలో రూ.678 బిల్లు వచ్చిందన్నారు. విద్యుత్ వాడకం జరక్కుండా ఇంత బిల్లులు కట్టాలంటే సామాన్య మానవుల పరిస్థితి ఏమిటీ అని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ మీటర్లు పరీక్షించి అధిక బిల్లులు రాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారిణి వివరణ కోరగా విద్యుత్ మీటర్‌ను పరీక్షించి వివరాలు తెలుపుతామన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి-కావలి

సోమవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు" డయల్ యువర్ డియం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపియస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని, వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని ఆయన వివరించారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

మాట్లాడుతున్న గ్రామస్తులు

డ్రెయినేజీ కాలువల ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేయడం సంతోషకరమని వైసిపి మండల సెక్రటరీ దేవరపల్లి పరంధామిరెడ్డి అన్నారు. ఆదివారం మైపాడులోని బిసి కాలనీవాసులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బిసి కాలనీవాసుల గోడు విని డ్రెయినేజీ కాలువలు నిర్మించేందుకు సన్నాహాలు చేయడం అభినందనీయమన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో మైపాడులో సిమెంట్ రోడ్లన్నీ నిర్మించామని అంతలో ప్రభుత్వం మారడంతో డ్రెయినేజీ కాలువలు నిర్మించలేకపోయామన్నారు. మైపాడు గ్రామ అభివృద్ధికి తమ పార్టీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ లారీ బోల్తా..

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రమాదానికి గురైన లారీ

వరికుంట పాడు మండలం లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. వైజాగ్ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి వేస్టేజ్ ఆయిల్‌ను కడపలోని సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తుండగా మార్గమధ్యలో అదుపుతప్పి లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సుకుమార్‌కి స్వల్ప గాయాలయ్యాయి. లారీ నుంచి పొగలు రావడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంట పగలను ఆపారు. ఈ విషయమై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-సీతారాంపురం

నవమి ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, మండల పరిధిలో జరిగే నవమి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ జీవీ కృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నవమి ఉత్సవాలలో రికార్డింగ్ డ్యాన్సులు, అశ్లీల నృత్యాలు, గ్రూప్ డ్యాన్సలు నిర్వహించరాదని వాటికి అనుమతి లేదని ఎస్ఐ సూచించారు. దేవాలయాల వద్ద మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి వారిని గౌరవంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. వారిని ఎవరైనా సరే అగౌరపరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే దేవాలయాల వద్ద వివాహస్పద వ్యాఖ్యలు ఒకరినొకరు కించపరిచే విధంగా మద్యం సేవించి మాట్లాడటం అటువంటివి చేస్తే నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

హై లెవెల్ కెనాల్ పూర్తిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తిచేయాలని డాక్టర్ మాదాల వెంకట శ్యామ్‌ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ కోట్నీస్ ప్రజావైద్యశాల ఆవరణంలో జరిగే సమావేశంలో ముఖ్యాధితిక వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ పాల్గొని మాట్లాడుతూ గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రాజెక్టు కోసం రూ.6వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయడం పాలకుల వివక్షతకు కారణమని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వాగ్దాన వర్షాలు తప్ప నిధుల కేటాయింపులలో అలసత్వం వహించిందని ఆచరణ లేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.4500 కోట్ల అవసరముంటే ఈ బడ్జెట్లో కేవలం రూ.350 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. వెంటనే ఈ ప్రాజెక్టుకు అదనపు నిధులను కేటాయించి పూర్తిచేసి మెట్టప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి నాయకులు బసిరెడ్డి మాలకొండయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, రైతు సంఘం నాయకులు మూలె వెంగయ్య, మూల వీరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమితి నాయకులు

వానలతో సజ్జపంటకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-సీతారామపురం

సీతారామపురం మండల పరిధిలోని రొంపిదొడ్ల గ్రామంలో గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు సజ్జ పంట తీవ్రంగా నష్టపోయింది. ఆదివారం రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య, ఉదయగిరి సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, రొంపి దొడ్ల గ్రామంలో అకాలభారీ వర్షాల వల్ల నష్టపోయిన సజ్జ పంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో వేసిన పంట నష్టం తప్పదని రైతుల్లో ఆవేదన వ్యక్తం అవుతుందన్నారు. ఒకవైపు భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న రైతులకు ఇంకోవైపు భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారన్నారు. దాదాపు వందల ఎకరాలలో నీట మునగడం వల్ల తీవ్రమైన నష్టం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా సంబంధిత ప్రభుత్వ అధికారులు కూడా సహకరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పందిర్ల వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

సజ్జపంటను పరిశీలిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి

కోవూరు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని పడుగుపాడు, రాజుపాళెం, జమ్మిపాళెం గ్రామాలలోని రామాలయాలను సందర్శించి రాముల వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గం పాడి పంటలు పరిశ్రమలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా సత్యం, ధర్మానికి కట్టుబడి ఉండాలన్న సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తుందన్నారు. శ్రీరాముడు ఆచరించి చూపిన జీవన ప్రమాణాలు మనకు ప్రతి దశలోనూ స్ఫూర్తినిస్తాయని ఆమె తెలిపారు. సీతారాముల ఆదర్శ జీవితం భారతీయ కుటుంబ ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, డిసిఎన్ శ్రీనివాసులు, ఇరువూరు శ్రీధర్ రెడ్డి, గాదిరాజు అశోక్, కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, కరేటి శీను, గుత్తికొండ వెంకయ్య, పెంచలయ్య, పురుషోత్తం, కరేటి అమరావతి, రాకి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వెలమ కులస్తులను గుర్తించాలని వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పద్మనాయక, వెలమ కులస్తులను పట్టించుకోవడం లేదని పత్రికా ముఖంగా ఆ కులస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత గవర్నమెంట్‌లో గాని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో కూడా తమకు మొండి చెయ్యే చూపుతున్నారని, తమ కులస్తులకు ప్రభుత్వ పథకాలలో ఎలాంటి ప్రాధాన్యతను, ఇవ్వ చూపడం లేదని, ఇక మీదటనైనా ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలలో ఇతర కులస్తుల లాగా మా కులస్తుల పేరుతో కేటాయింపులు చేయాలని పత్రికాముఖంగా వాపోయారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నీటి సంఘం అధ్యక్షులు దామెర హజరత్ మాట్లాడుతూ కనీసం ఉచిత కుట్టుమిషన్‌లో కూడా తమ కులం పేరు చేర్చకపోవడంతో తీవ్ర అసహనానికి ఆ కులస్తులు గురయ్యారని ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు.

పలుచోట్ల నవమి వేడుకలు

కావలిలో...

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని పలు ఆలయాల్లో ఆదివారం జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి పట్టణం జనతాపేటలోని రామాలయం, అన్నపూర్ణ క్లాత్ మార్కెట్‌లో జరిగిన సీతారాముల కళ్యాణం, సత్యనారాయణ స్వామి గుడిలో జరిగిన కళ్యాణంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : శ్రీరామనవమి వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం రామాలయాల్లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గోపిశెట్టి హరిబాబు, శేఖర్ బాబు, నేతాజీ, శ్రీ సాయి, పాసం రవి, జగన్, నవీన్, సాయి, రాజు, శ్రీను, పేట శ్రీధర్, గంజి జయరాం, గండురి శ్రీను, ఎల్ కిషోర్ బాబు, శ్రీధర్, శివకోటయ్య, సుబ్రహ్మణ్యం గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల పరిధిలోని అన్ని రామాలయాల్లో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొన్ని ఆలయాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని గ్రామ గ్రామాన శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారామపురంలోని రాజు గారి వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ దేవస్థానంలో పాలగిరి శివకుమార్ రాజు జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మాజీ ఎంపిపి పాలగిరి మాధవిలత బహుమతులను అందించారు. కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకుడు పాలగిరి శ్రీనివాస రాజు, రాజు గారి యువత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రం గ్రామపంచాయతీలో వెలసి ఉన్న శ్రీ సీతా సమేత కోదండరామ స్వామి దేవస్థానంలో కనుల విందుగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ ఉభయ దాతలుగా మండల వైసిపి కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి వారి ధర్మపత్ని, జెడ్‌పిటిసి రాజేశ్వరమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : తమ గ్రామ ప్రజలు సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గత 6 సంవత్సరాల నుండి సీతారాముల కళ్యాణం జరిపిస్తున్నానని వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. పంచేడు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సూరా శ్రీనివాసులు రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణం ఆదివారం నిర్వహించారు.

ప్రజాశక్తి-నెల్లూరు : శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్థానిక కోటమిట్ట (శ్రీకృష్ణదేవరాయ సెంటర్)లో ఆదివారం పూజా కార్యక్రమం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వహకులు ఎస్.కృష్ణకిషోర్, పోలూరు తిరుమల, కనగలూరు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. తొలుత ఉదయం నుంచి శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం వద్ద శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహమూర్తులకు పూలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ప్రధానవక్త శివ నారాయణ శ్రీరామనవమి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. ముఖ్య అతిథిగా కొండపల్లి శ్రీకాంత్ పాల్గొని పూజలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సతీష్ స్వామి, భక్త బృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



మంత్రికి పూలబొకే ఇస్తున్న కావలి నాయకులు

మంత్రి నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్, పౌరసర ఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వారి జన్మదినం సందర్భంగా తిరుమల తిరుపతికి విచ్చేసిన వారిని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ ఆదివారం కలిసి, వారికి బోకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కావలి జనసేన నాయకులు శ్రీను, అగస్టీన్, మండా శ్రీను కూడా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని సన్మానించిన ఆత్మకూరు నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తిరుమలలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, నెల్లూరు జిల్లా నేతలు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆత్మకూరులోని అభివృద్ధి పనులు, సమస్యలను ఆయనకు తెలియజేశారు.